Sub:- తెలుగు ఓం VI class

May Month Work Sheet

Ajay
Page No:
Date: / /20

[Read & Write 5t]

I ప్ర: భాషాభాగములు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ: భాషాభాగములు ఐదు (5) రకాలు. అవి:
1) నామవాచకం. 2) సర్వనామం 3) విశేషణం
4) అవ్యయం 5) క్రియ.

2ప్ర: నామవాచకం అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి

జ: నామము అనగా పేరు. పేర్లను తెలిపే
పదాలను నామవాచకం అంటారు.
ఉదా:- రాము, సీత, గీత. గోపి మొదలైనవి.

3ప్ర: సర్వనామము అనగానేమి? ఉదాహరణలివ్వండి

జ: నామవాచకములకు బదులుగా వాడే
పదాలను సర్వనామ పదాలు అంటారు.
ఉదా:- అతడు, ఆమె, నీవు, మీరు
మరియు నేను మొదలైనవి.

Scanned with CamScanner

[Read & write 5 times]

Page No:
Date: / /20

4ప్ర: విశేషణం అంటే ఏమిటి? ఉదాహరణలివ్వు

జ: నామవాచకము మరియు సర్వనామముల గుణాలను తెలిపే పదాలను విశేషణ పదాలు అంటారు

ఉదా:- మంచి, చెడు, ఎరుపు మరియు తెలుపు మొదలైనవి.

5ప్ర: అవ్యయము అనగా నేమి?

జ: లింగ, వచన, విభక్తి లేని పదాలను అవ్యయ పదాలు అంటారు.

ఉదా:- ఆహా, కనుక, ఇక్కడ, అక్కడ మరియు కాబట్టి మొదలైనవి.

6ప్ర: క్రియ అనగా నేమి?

జ: పనిని తెలిపే దానిని క్రియ అంటారు. ఉదా:- చదివినాను, రాస్తున్నాను, వచ్చాను మరియు వెళ్ళాను మొదలైనవి.

Scanned with CamScanner

Ajoy
Page No:
Date: / /20

## II. లింగములు:

1ప్ర: లింగము అనగా నేమి? అవి ఏవి?

జ: స్త్రీ, పురుషాది మరియు జాతి భేదమును తెలుపునది లింగము. అవి మూడు రకాలు:

i) పుంలింగము → మహద్వాచకము - మహత్తు

ii) స్త్రీ లింగము → మహతీ వాచకము → మహతి.

iii) నపుంసక లింగము → అమహద్వాచకము - అమహతి

2ప్ర: పుంలింగము అనగా నేమి?

జ: పురుషులను వారి విశేషణములను తెలిపే దానిని పుంలింగము అంటారు.
ఉదా:- రాముడు గుణవంతుడు.

3ప్ర: స్త్రీ లింగము అనగా నేమి?

జ: స్త్రీ లను వారి విశేషణములను తెలిపే పదాలను స్త్రీ లింగ పదాలు అంటారు.
ఉదా:- సీత బుద్ధిమంతురాలు.

Read & write (5 times)

4 ప్ర: నపుంసక లింగము అనగానేమి?
జ: వృక్షములను, క్రిమిలను (ప్రాణం లేని వాటి) మరియు జంతువులను వారి విశేషణము-ను "నపుంసక లింగము" అని అంటారు.

ఉదాహరణ: గోవు, బల్ల మరియు హైదరా.

III "కర్త, కర్మ, క్రియ.

i) కర్త:- పనిని చేసే వాడిని కర్త అని అంటారు. ఉదా:-
రాముడు రావణుని చంపెను
ఇక్కడ పనిని చేసింది రాముడు కాబట్టి రాముడు కర్త.

ii) కర్మ:- క్రియ ఫలాన్ని పొందిన వాడు కర్మ. ఉదా:
రాముడు రావణుని చంపెను
ఇక్కడ క్రియ ఫలాన్ని పొందింది రావణుడు కాబట్టి రావణుడు కర్మ.

iii) క్రియ:- పనిని తెలిపేది క్రియ.
ఉదా:- రాముడు రావణుని చంపెను
చంపెను అనేది చేసిన పనిని తెలుపు-తుంది కాబట్టి చంపెను అనేది క్రియ.

Scanned with CamScanner